WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 336 శనివారం 18 -4-2026 | పేజీలు : 4 | వెల : 5-00

# 'కెమిలాయిడ్స్' మారణకాండ ప్రమాదమా? వ్యవస్థీకృత హత్యా?

- నిబంధనలు గాలికి, రసాయనాలు తోటలకి,శవాల మీద పేలాలు ఏరుకుంటున్న యాజమాన్యం
- నిబంధనలు గాలికి బలైపోయిన కూలీల ప్రాణాలు
- చట్టం చుట్టం నిబంధనలు గాలికి
- మృత్యు శకటంగా మారిన ట్రాక్టర్కు అసలు ఫిట్నెస్ ఉందా?
- నిరుపేద కూలీల ప్రాణాలకు వెల ఎంత?
- మామిడి తోటలో విషపు కోరలు,విషపు రసాయనాల గుట్టురట్టు
- అధికారుల మౌనం, అదృశ్య హస్తాల అండ ఎవరికి
- సెటిల్మెంట్ ల పేరిట నోళ్లు నొక్కే ప్రయత్నం
- విచారణ జరగాలి, విలయాలకు బాధ్యులు ఎవరో తెలియాలి



**నవతరం**ఖమ్మం భద్రాద్రి జిల్లా
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వారావుపేట మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం జరిగిన ట్రాక్టర్ ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ప్రమాదం జరిగిన తీరు,ఆ తర్వాత యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవ ుతదున్నాయి. ఇది కేవలం ఒక యాదృచ్ఛిక ఘటన కాదు.అది కెమిలాయిడ్స్ మరియు హెర్బిక్స్ యాజమాన్యాల లాభాపేక్ష, చట్టం పట్ల వారికి ఉన్న నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యం. ముగ్గురు నిరుపేద కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోయినా, ఇప్పటికీ యాజ మాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోక పోవడం వెనుక ఉన్న 'అదృశ్య హస్తం' ఎవరిది? ఓ పక్క ప్రమాదం జరిగి మృతి ఘోష వినిపిస్తుంటే, మరో ప్రక్క ఫ్యాక్టరీ నుండి ఒక లారీలో నిషేధిత రసాయనాలను కొన్నింటిని డబ్బాలలో నింపి బయటకు తరలించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. బయటికి పంపిన ఆ రసాయనాల వివరాలను అలారి ఎప్పుడు వచ్చింది ఇప్పుడు బయటకు వెళ్ళింది అనే సమాచారాన్ని ఫ్యాక్టరీ యాజమాన్యం ఇవ్వగలరా?

మిగతా 3లో

# 9 ఏళ్ల బాలికను కాపాడిని ముగ్గరు

- వారిని పిలిచి సన్మానించిన కమిషనర్
- ప్రజా చైతన్యంతోనే పోలీసింగ్ పటిష్టం
- ప్రజలు అప్రమత్ంగా ఉండాలన్న సజ్జన్నార్



**హైదరాబాద్,నవతరం**
తొమ్మిదేళ్ల బాలికను కాపాడిన ముగ్గురు సామాన్య పౌరులను హైదరాబాద్ పోలీస్

- మిగతా 2లో పేజిలో

## తలనొప్పి తెచ్చేలా రాహుల్ ప్రసంగం



- పార్లమెంట్‌ను హేళన చేసేలా ప్రవర్తన
- బిజెపి ఎంపి కంగనా రనౌత్ విమర్శలు
- రాహుల్ గాంధీ తన ప్రసంగంలో డీలిమిటేషన్ బిల్లుపై విమర్శలు

2లో



## హజ్ యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- నేడు తొలివిడత హజ్ యాత్రికులు ప్రయాణం
- మైనార్టీ వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డీ ఫరూక్

2లో

## ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన

**గురుకుల బిసి విద్యార్థులకు సన్మానం**
**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



హైదరాబాద్,**నవతరం** బీసీ గురుకులాల్లో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించాలని నిర్ణయించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీ సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని వ్యాఖ్యానించారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , బీసీ గురుకులాల సెక్రెటరీ సైదులు, ఎండీ మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. బీసీ

మిగతా 2లో

## పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు



- ఇప్పుడే పాదయాత్ర చేయాలని ఎందుకనో
- కెటిఆర్‌పై విమర్శలు గుప్పించిన కవిత
- ప్రజాసమస్యలు పరిష్కరించే వరకు ప్రభుత్వాన్ని నిదీస్తాం
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

## కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు

**నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఛైర్మన్ జైన్‌తో చర్చించాం**
**వానాకాలం లోగానే సాయిల్ టెస్టింగ్ పూర్తి**
**20న సిఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు**
**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**న్యూఢిల్లీ,నవతరం**
కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని,

మిగతా 2లో

## గిపోయిన మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు

**న్యూఢిల్లీ, నవతరం మహిళా రిజర్వేషన్ బిల్లులో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లుకు మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం కాగా, ఓటింగ్ ప్రక్రియలో 528 మంది సభ్యులు పాల్గొన్నారు.**



# ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన



సంక్షేమ శాఖలో పెండింగ్ అంశాలపై ఈ సమీక్షా సమావేశంలో చర్చించామని పేర్కొన్నారు. బీసీ విదేశీ విద్యానిధికి సంబంధించి లబ్దిదారుల ఎంపికపై సమావేశంలో మాట్లాడామని తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.హాస్టళ్లు, గురుకుల పాఠశాలల అద్దెలు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం సమయానికి విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు చేరాలా చర్యలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. కాటమయ్య రక్షణ కవచాలను.. శిక్షణ ఇచ్చిన వారికి కిట్స్ అందజేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# విద్యుత్ రంగంలో మౌలిక వసతుల కల్పనకు కృషి

రాయదుర్గం, భీమోదయం: పీఎం సూర్యఘర్ ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వినియోగదారులకు విద్యుత్ భారం తగ్గి, నిరంతరాయంగా విద్యుత్ అందుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామంలోని కాలనీలో 'ప్రధాన మంత్రి సూర్యఘర్ – ముఫ్త్ బిజిలీ యోజన' పథకాన్ని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రగతి పండుగ' కార్యక్రమంలో పాల్గొని రూ.30 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ పేద వర్గాలకు లబ్ధి చేకూర్చాలన్న సంకల్పంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం సూర్యఘర్ కార్యక్రమాన్ని రూపొందించాయన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 'పీఎం సూర్యఘర్' పథకం ద్వారా రూ.27 కోట్ల వ్యయంతో 2400 ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత సోలార్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. విద్యుత్ రంగంలో సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి పేర్కొన్నారు. ముఖ్యంగా పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచేందుకు, రాష్ట్రం వ్యాప్తంగా 6 లక్షల ఉచిత సూర్యఘర్ కనెక్షన్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు స్వయం సమృద్ధిగా ఉత్పత్తి చేసి విద్యుత్ వినియోగించుకునేలా ఇది ఒక కీలక ముందడుగు అని స్పష్టం చేశారు. ఈ వేసవి నాటికి ఈ 6 లక్షల సూర్యఘర్ కనెక్షన్లను పూర్తిగా అందుబాటులోకి తీసుకురావడం మా లక్ష్యంగా అధికార యంత్రాంగం పని చేస్తోందని మంత్రి చెప్పారు. అలాగే, లో వోల్టేజ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు రాయదుర్గంలో 3 కొత్త సబ్ స్టేషన్లను మంజూరు చేశామన్నారు. ఇవి పూర్తయిన తర్వాత అక్కడి ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుంది. ఆర్డీఎస్ఎస్ పథకం కింద నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, పాత విద్యుత్ స్తంభాల మార్పిడి వంటి పనులు విస్తృతంగా చేపడుతున్నట్లు వివరించారు. దీని ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతుల కోసం, వచ్చే సీజన్ నాటికి వ్యవసాయ విద్యుత్ సర్వీసులను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందేలా కృషి చేస్తున్నాం. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన సంకల్పమని అన్నారు. ఆయన సహకారంతో గత 22 నెలల్లో రాయదుర్గం అభివృద్ధికి సుమారు రూ.800 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో మరే నియోజకవర్గానికి ఇవ్వనన్ని నిధులు రాయదుర్గానికి కేటాయించినందుకు కృతజ్ఞతగా 10 రోజుల పాటు చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ.400 కోట్లు, రాయదుర్గం పట్టణ మంచినీటి అవసరాల కోసం రూ.78 కోట్లు కేటాయించారని వివరించారు. ముఖ్యమంత్రి క్షేమం కోరుతూ జంబుకేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి

అమరావతి, భీమోదయం: హజ్ యాత్రికుల ప్రయాణం సాఫీగా, సురక్షితంగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేసినట్లు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డీ ఫరూక్ తెలిపారు.గన్నవరం లోని ఎస్ఎమ్ కన్వెన్షన్ సెంటర్ వద్ద హజ్ యాత్రికుల కోసం చేసిన తుది ఏర్పాట్లను శుక్రవారం మైనార్టీ వ్యవహారాల సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎమ్.డీ ఫరూక్ అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్.ఎమ్.డీ ఫరూక్ మాట్లాడుతూ తొలి విడతగా శనివారం ఉదయం 9 గంటలకు 160 మంది హజ్ యాత్రికుల ప్రయాణాన్ని ఘనంగా జెండా ఊపి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనార్టీల సంక్షేమానికి ఎంతో ప్రాముఖ్యం అందిస్తున్నారని, పవిత్ర హజ్ యాత్రకు రాష్ట్రం నుండి ఈ ఏడాది 2005 మంది హజ్ యాత్రికులు వివిధ ఎంబార్కేషన్ పాయింట్ల నుండి పవిత్ర మక్కా, మదీనా యాత్ర కు ప్రయాణం సాగించనున్నారన్నారు. ఇందులో భాగంగా విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి రెండు విడతలుగా 335 మంది వెళ్లనున్నారన్నారు. తొలి విడతో శనివారం 160 మంది, ఆదివారం రెండో విడతలో 175 మంది వెళ్లనున్నారన్నారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రవాణా, నివాసం, వైద్య సదుపాయాలు తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.ఎస్ఎమ్ కన్వెన్షన్ పరిశీలనలో మంత్రి వెంట మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి చిత్తూరి శ్రీధర్, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ షేక్ హసన్ భాషా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఎండి ఫరూక్ షిబ్లి, ఏపీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్, ఏపీ స్టేట్ షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ షేక్ ముక్తియార్, హజ్ కమిటీ సభ్యులు, హజ్ కమిటీ సీఈవో గౌస్ పీర్ ఉన్నారు.

# మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం



130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమిం చామని అమిత్ షా పేర్కొన్నారు. మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు. ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ బేధాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుందని అమిత్ షా పేర్కొన్నారు. మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు. కూటమి లక్ష్యంగా ఘాటైన విమర్శలు చేశారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మక నిర్ణయాన్ని 'ఇండి' కూటమి సభ్యులు వ్యతిరేకించడం విచారకరమని అమిత్ షా అన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు ఇవ్వకుండా అడ్డుకోవడం ఎందుకని అమిత్ షా కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల్ని ప్రశ్నించారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన మూడు బిల్లులకు మహిళా రిజర్వేషన్ల బిల్లుతో విడదీయలేని సంబంధం ఉందని ఆయన వివరించారు. ఈ పక్రియ అంతా ఒక పద్ధతి ప్రకారం సాగుతోందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించడం అంటే.. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపును వ్యతిరేకించడమేనని అమిత్ షా అన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల సంఖ్య పెరగాలంటే పునర్విభజన అనివార్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ సమాన ప్రాతినిధ్యం దక్కాలంటే పునర్విభజన అవసరమని అమిత్ షా నొక్కి చెప్పారు. వచ్చే సాధారణ ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్లు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందని అమిత్ షా ప్రకటించారు.

# కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు



అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## పదేళ్లు అధికారంలో ప్రజలను ఎందుకు కలవలేదు

హైదరాబాద్,ఏప్రిల్17పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. పాదయాత్ర చేస్తానని మాజీ మంత్రి కేటీఆర్ (ఐ÷ఖీ) ఇప్పుడు ఎందుకు అంటున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఎందుకు ప్రజల్లోకి పోలేదని నిలదీశారు.ప్రజా సమస్యలను పరిష్కరించేది అధికార పార్టీనేనని.. అందుకే కాంగ్రెస్‌ను టార్గెట్ చేశానని కవిత తెలిపారు. ఆయా సమస్యల ఆధారంగా బీఆర్ఎస్‌పైన కూడా మాట్లాడుతానని అన్నారు. పరిగిలో రైతు దీక్షకు మద్దతు ఇచ్చేందుకు వెళు _న్నానని చెప్పి.. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ అయ్యారని తెలిపారు. ఆ సమయంలో హరీశ్‌రావు ఫోన్ చేస్తే పోలీసులు ఆయన ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేశారని విమర్శించారు. హరీశ్‌రావు పరిగిదాకా కూడా పోలేదని ఎద్దేవా చేశారు. తాము పరిగి వెళ్లి రైతులకు మద్దతుగా దీక్షలో పాల్గొన్నామని స్పష్టం చేశారు. పోలీసులు తమను అరెస్టు చేశారని.. రైతులకు మద్దతుగా తాము నిలిచామని తెలిపారు.

# 9 ఏళ్ల బాలికను కాపాడిని ముగ్గరు





కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రశంసించారు. చిన్నారిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న కామాంధుడిని ప్రాణాలకు తెగించి పట్టుకున్న సెజల్, గణపతి, కాశీనాథ్‌లను సీపీ సజ్జనార్ ప్రత్యేకంగా అభినందించారు. బషీర్‌బాగ్‌లోని పాత కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీపీ సజ్జనార్ ఈ ముగ్గురును శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డును అందజేశారు. 'వీరి సాహసం సమాజానికి ఒక గొప్ప సందేశమని ప్రశంసించారు. మహిళలు, చిన్నారుల రక్షణలో పౌరులు ఇలాగే అప్రమత్తంగా ఉంటే నేరాలను అరికట్టవచ్చని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ 'ప్రజా పోలీస్'గా మారాలని సీపీ సజ్జనార్ సూచించారు. ఈ సందర్భంగా గతంలో గోల్కొండలో ఎనిమిదేళ్ల బాలికను కాపాడిన మహ్మద్ ఫిరోజ్ ఉదంతాన్ని కూడా సీపీ సజ్జనార్ గుర్తు చేశారు. ప్రజల చైతన్యమే నేర నియంత్రణలో పోలీసులకు కొండంత అండ అని అభిప్రాయపడ్డారు. సమాజంలో ఏవైనా అనుమానాస్పద ఘటనలు లేదా నేరాలు జరుగుతున్నప్పుడు భయపడకుండా ఈ మార్గాల ద్వారా పోలీసులను సంప్రదించాలని సీపీ సజ్జనార్ సూచించారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100 లేదా హైదరాబాద్ పోలీస్ వాట్సాప్ నంబర్ 94906 16555లో సంప్రదించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, జూబ్లీహిల్స్ ఎస్ఐ సోమ శేఖర్ తదితరులు పాల్గొని సాహస యువతను అభినందించారు. ఈ నెల 14వ తేదీన సెజల్ తన స్నేహితుడు గణపతితో కలిసి యూసుఫ్‌గూడ నుంచి మాదాపూర్ వైపు బైక్‌పై వెళ్తుండగా, జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ – 10 సమీపంలో ఓ హృదయ విదారక దృశ్యాన్ని గమనించారు. ఓ వ్యక్తి చిన్నారితో అత్యంత అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు.ఏమాత్రం ఆలస్యం చేయకుండా వారు నిందితుడిని అడ్డుకున్నారు.

# బాధ్యతారహితంగా రాహుల్ ప్రసంగం

విజయవాడ,ఏప్రిల్17 నారీ శక్తీ వందనం బిల్లుపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అత్యంత బాధ్యతారహితంగా మాట్లాడారని ఏపీ వైద్యశాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారిత బిల్లుపై, మహిళల అభివృద్ధి గురించి మాట్లాడమంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అవహేళనగా మాట్లాడారని ధ్వజమెత్తారు. ఒక దేశ ప్రధానిని పట్టుకుని జాదూఘర్, ఓ మ్యాజిషన్ అని, ఓ సైనిక శక్తిని అవహేళన చేసేలా రాహుల్ గాంధీ మాట్లాడారని.. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొనా న్నరు. రాహుల్ గాంధీ.. మోదీపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలందరికీ రాహుల్ ఫ్రస్టేషన్ అనేది తేటతెల్లమవుతుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ విమర్శించారు. ఓ ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన అర్హతలు రాహుల్ గాంధీకి ఏమాత్రం లేవని ఎద్దేవా చేశారు. దేశ ప్రధాని మోదీ డెసిషన్, లీడర్ షిప్‌ని ప్రజలందరూ చూశారని వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి కళ్లముందు కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయంగా భారతదేశానికి ఖ్యాతి తీసుకొచ్చేలా ప్రధాని మోదీ చర్యలు చేపట్టారని ఉద్ఘాటించారు. మన సైనిక శక్తిని, దేశ భద్రతను అవమానించే విధంగా రాహుల్ గాంధీ మాట్లాడటం అత్యంత హేయమని ఆగ్రహించారు. పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పేలా ప్రధాని మోదీ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని ప్రస్తావించారు. సైనికుల బలం మన దేశ భద్రత సత్తా ఏంటో తెలిసి పాకిస్థాన్ కూడా తమపై దాడులు జరిగాయని ఒప్పుకుందని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. అలాంటి దేశ భద్రతపై, సైనికులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఏ శక్తివంతమైన దేశానికి మన దేశం తీసిపోకుండా చేశారని చెప్పారు. నల్లదనాన్ని కట్టడి చేసినందుకు దేశ ప్రజలందరూ స్వాగతించారని అన్నారు. ప్రజల విజ్ఞతను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారా..? అని దుయ్యబ్టారు. ఎవరి హయాంలో ఎలా పాలనా సాగిందో ప్రజలందరూ మర్చిపోలేదని చెప్పారు. 2జీ స్కాం దగ్గర నుంచి కోల్ స్కాం వరకు లక్షల కోట్లు ఏవిధంగా దోచుకున్నారో అందరికీ తెలుసునని అన్నారు.

# తలనొప్పి తెచ్చేలా రాహుల్ ప్రసంగం


న్యూఢిల్లీ,ఏప్రిల్17: లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రసంగం వినడం తలనొప్పిగా మారిందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాహుల్ ప్రసంగం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, అసలు విషయాలను రాహుల్ పక్కనపెట్టి తన వ్యక్తిగత విషయాలు, బాల్యం ముచ్చట్లు చెప్పడం తనకు తననొప్పి కలిగించిందని అన్నారు. ఆయన ప్రసంగం ఒక న్యూసెన్స్‌లా ఉందని, స్పీకర్ కూడా పార్లమెంటరీ ప్రమాణాలకు లోబడే మాట్లాడాలని రాహుల్‌కు చెప్పారని అన్నారు. రాహుల్ ప్రవర్తన పార్లమెంటును హేళన చేసేలా ఉందని కంగనా రనౌత్ విమర్శించారు. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో డీలిమిటేషన్ బిల్లుపై విమర్శలు గుప్పించారు. ఇందువల్ల మహిళా సాధికారతకు ఒరిగేదేమీ ఉండదన్నారు. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను మార్చే ప్రయత్నమే జరుగుతోందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇది కులగణనను బైపాస్ చేసే ప్రయత్నమేనని చెప్పారు.

# ‘కెమిలాయిడ్స్’ మారణకాండ ప్రమాదమా? వ్యవస్థీకృత హత్యా?













పమాదానికి గురైన ట్రాక్టర్ మృత్యు శకటంగా మారింది. ఆ ట్రాక్టర్కు అసలు ఫిట్‌నెస్ ఉందా?
ప్రమాదం జరిగి 48 గంటలు గడుస్తున్నా, ప్రమాదానికి గురైన ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ (ఆర్ సి), ఫిట్‌నెస్ (ఎఫ్ సి) మరియు ఇన్సూరెన్స్ పత్రాలను బయట పెట్టడానికి యాజమాన్యం మీనమేషాలు లెక్కపెడుతోంది.
నిజానికి ఆ ట్రాక్టర్‌కు అసలు రోడ్డుపై తిరిగే అర్హత ఉందా? కేవలం వస్తువుల రవాణాకు వాడాల్సిన ట్రాక్టర్ ట్రాలీపై, కార్మికులను గొర్రెల్లా తరలించడం మోటార్ వాహనాల చట్టం ప్రకారం నేరం కాదా? ఇది ఫ్యాక్టరీ యాజమాన్య నిర్లక్ష్యం కాదా? ఆర్ సి మరియు ఫిట్నెస్ సర్టిఫికెట్ వివరాలు అడిగితే ఇప్పటికీ ఇవ్వడం లేదంటే అందులో ఏదో పెద్ద లోపమే ఉందని స్పష్టం అవుతుంది. మెయింటినెన్స్ ఇంచార్జి లేదా యాజమాన్యం ఈ వివరాలు దాచిపెడుతున్నారంటే దానికి ప్రధానంగా ఈ క్రింది కారణాలు కావచ్చు ట్రాక్టర్ కండిషన్ సరిగ్గా లేకపోవడం లేదా ఫిట్నెస్ సర్టిఫికెట్ గడువు ముగిసిపోవడం, ఇన్సూరెన్స్ గడువు తీరడం వంటి కారణాలు ఏమైనా ఉండబట్టే ఆ వివరాలు ఇవ్వడం లేదని అర్థమవుతుంది. వాహనానికి భీమా లేకపోతే చనిపోయిన కార్మికులకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చే నష్టపరిహారం అందదు. దీనివల్ల యాజమాన్యం పై భారం పడుతుందని దాచిపెడుతుండవచ్చు.
రసాయన వ్యర్థాలను అక్రమ మార్గాల్లో నిల్వ చేస్తున్నట్లు సమాచారం. తోటల్లోనే ఈ విషపు కోరలను నిలువ చేస్తోందని విశ్వసనీయ సమాచారం.
ఫ్యాక్టరీ నుంచి వెలువడే ప్రమాదకరమైన రసాయనాలను, వారికి పనికిరాని పదార్థాలను నిబంధనల ప్రకారం శుద్ధి చేయాలి. కానీ కెమిలాయిడ్స్ యాజమాన్యం ఆ ఖర్చును తప్పించుకోవడానికి పక్కా ప్లాన్‌తో వ్యవహరిస్తోంది.
అశ్వారావుపేట నుంచి అల్లిగూడెం వెళ్లే దారిలో, సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని యాజమాన్య సొంత వ్యవసాయ తోటల్లో ఈ విషపూరిత రసాయనాలను గుట్టుచప్పుడు కాకుండా పారబోస్తున్నట్లు సమాచారం.
జనావాసాలకు సమీపంలో, వ్యవసాయ భూముల్లో ఇలాంటి వ్యర్థాలను నిల్వ చేయడం వల్ల భూగర్భ జలాలు విషతుల్యం అవుతున్నాయని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. రోడ్డు వెంట వెళ్లే ప్రజలు ఈ పరిస్థితిపై అనేక మార్లు ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని హెచ్చరించినట్లు సమాచారం.
‘హెర్బిక్స్’ గోడౌన్‌కు ఈ అక్రమ రవాణాను చేయడం, బహిరంగ ప్రదేశాల్లో పారబోయడం నేరం కాదా? జంగారెడ్డిగూడెం రోడ్డులోని ఒక మామిడి తోట నుంచి ఈ రసాయనాన్ని ఖమ్మం రోడ్డు లోని హెర్బిక్స్ లోనీ గోడౌనుకు తరలిస్తుండగా రాంగ్ రూట్లో వచ్చిన లారీ ఢీకొనడంతో ట్రాక్టర్ మూడు ముక్కలైంది. ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో కాంట్రాక్ట్ కార్మికుడు సాయంత్రానికి మరణించాడు. మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. ఈ రసాయన వ్యర్థాల తరలింపులో గోప్యత ఎందుకు?
ఫ్యాక్టరీ దాటి ఖమ్మం రోడ్డులోని నేషనల్ హైవే పక్కన ఉన్న హెర్బిక్స్ గోడౌన్‌కు ఈ రసాయనాలను తరలించే క్రమంలోనే ఈ ప్రమాదం జరిగింది. అసలు ఫ్యాక్టరీ లోపల ఉండాల్సిన మెటీరియల్‌ను బయట గోడౌన్లలో ఎందుకు దాస్తున్నారు? అక్కడ ఏం జరుగుతోంది? ఫ్యాక్టరీ నుంచి వెలువడే ప్రమాదకర రసాయనాలను మామిడి తోటల్లో,ఊరి శివారు గోడౌన్లలో ఎందుకు దాస్తున్నారు? కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను తుంగలో తొక్కి సామాన్య ప్రజల ప్రాణాలతో ఎందుకు ఆడుకుంటున్నారు? రసాయనాల మిక్సింగ్ లేదా రీ-ప్యాకింగ్ పేరుతో ఏదైనా అక్రమ వ్యాపారం సాగుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయానికి ఉపయోగించే ఇటువంటి ట్రాక్టర్లను కమర్షియల్ పనులకు ఉపయోగించడం ఎంత మాత్రం కరెక్ట్? కమర్షియల్ పన్నులు యాజమాన్యం రోడ్డు రవాణా శాఖకు కడుతుందా? లేదా? అనేది ఒక ప్రశ్నగా మారింది.

**మౌనంలో మునిగిన అధికారులు, దగాపడ్డ బాధితులు:**
ముగ్గురు కార్మికులు దుర్మరణం చెందినా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నా యాజమాన్యంపై కనీసం ఎఫ్ ఐ ఆర్ నమోదు కాకపోవడం విడ్డూరం.
బాధితుల పేదరికాన్ని ఆసరాగా చేసుకుని, కొన్ని వేల రూపాయలతో వారి నోళ్లు నొక్కే ప్రయత్నం జరుగుతోందా? స్థానిక పోలీస్, రెవెన్యూ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఈ విషయాన్ని ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదు?
కెమిలాయిడ్స్ యాజమాన్యంపై వెంటనే 304 (నిర్లక్ష్యం వల్ల మరణం) సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి. తరచుగా ఇలాంటి ఘటనల్లో ఫ్యాక్టరీ యాజమాన్యాలు బాధితుల కుటుంబాలకు కొంత నగదు రూపంలో పరిహారం ఆశ చూపి కేసు పెట్టకుండా ఒప్పందం చేసుకుంటాయి. పేదరికం మరియు న్యాయపోరాటం చేసే శక్తి లేకపోవడం వల్ల చాలా కుటుంబాలు ఈ ఒప్పందాలకి మొగ్గు చూపుతాయి. కానీ ఇది భవిష్యత్తులో యాజమాన్యం మరిన్ని తప్పులు చేయడానికి, ఇతర కార్మికుల భద్రతను విస్మరించడానికి దారి తీస్తోంది. పోలీసు కేసుతో సంబంధం లేకుండా వర్క్ మెన్స్ కంపెన్సేషన్ యాక్ట్ ప్రకారం ఫ్యాక్టరీలో పని చేస్తూ మరణించిన కార్మికులకు యాజమాన్యం భారీ పరిహారం చెల్లించాలి. లేబర్ కమిషనర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని ప్రమాదం జరిగిన తీరుపై విచారణ జరిపి యాజమాన్యంపై చర్యలు తీసుకోవచ్చు. కార్మికులు కాంట్రాక్టు ప్రాతిపదికన ఉన్నా కూడా ఫ్యాక్టరీ యాజమాన్యం బాధ్యత వహించాల్సిందే.
ఆ ట్రాక్టర్ యొక్క పత్రాలను తక్షణమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి.
మామిడి తోటల్లో మరియు అక్రమ గోడౌన్లలో నిల్వ చేసిన రసాయనాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి.
మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
అధికారులు స్పందించకపోతే, ఈ “కెమిలాయిడ్స్ మారణకాండ”పై ప్రజలే ఉద్యమించాల్సిన అవసరం ఉంది. చట్టం ధనికులకు ఒకలా, పేదలకు ఒకలా ఉండకూడదు. న్యాయం జరగాలి అంటే కేవలం బాధితులే కాదు సమాజం తరఫున ఎవరైనా పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ వేయవచ్చు లేదా సంబంధిత ఉన్నతాధికారులకు(కలెక్టర్,ఎస్పీ) వినతి పత్రాలు సమర్పించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో వాస్తవాలను బయటకు తీసుకురావడం ద్వారానే వ్యవస్థలో మార్పు సాధ్యమవుతుంది. బాధితుల కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు,నిబంధనల ఉల్లంఘనలపై గళం ఎత్తడం అవసరం

# అత్త, కోడలు, పిన్ని, కుమారుడు

**ఏ యాంగిల్లో కావాలన్నా, హెచ్డీ క్వాలిటీలో నగ్న వీడియోలు**

హైదరాబాద్ / తెనాలి, నవతరం: సాధారణంగా ఎక్కడో విదేశాల్లోనో లేదా ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లోనో వినిపించే 'న్యూడ్ కాల్స్' విష సంస్కృతి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న పట్టణాలకు కూడా పాకింది. గుంటూరు జిల్లా తెనాలి పట్టణ కేంద్రంగా ఒకే కుటుంబం గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న నగ్న చాటింగ్ దందా తాజాగా వెలుగులోకి వచ్చి తీవ్ర కలకలం రేపింది. గతంలో విజయవాడ కేంద్రంగా ఇవే పనులు చేసిన సదరు కుటుంబం, ఇప్పుడు తెనాలిని తమ అడ్డాగా మార్చుకోవడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

**ఒకే కుటుంబం.. నలుగురు సభ్యులు**


ఈనాడు కథనం ప్రకారం, ఈ దందా వెనుక అత్త, కోడలు, కుమారుడు మరియు పిన్ని.. ఇలా మొత్తం నలుగురు సభ్యుల కుటుంబం ఉంది. వీరంతా కలిసి ఒక వ్యవస్థీకృత నేర ముఠాగా ఏర్పడి ఈ అశ్లీల వ్యాపారాన్ని నడిపిస్తున్నారు. గతంలో విజయవాడలో ఇదే తరహా దందా చేస్తూ పోలీసులకు చిక్కిన వీరు, గత ఆరు నెలల క్రితం తమ మకాంను తెనాలికి మార్చారు. ఇక్కడ ఒక ఇంటిని అద్దెకు తీసుకుని, బయటి ప్రపంచానికి తెలియకుండా తమ ఆన్‌లైన్ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు.

**దందా సాగుతోందిలా..**

వీరు ప్రధానంగా విదేశాలకు చెందిన అశ్లీల పోర్టల్స్ మరియు వెబ్‌సైట్‌లలో లాగిన్ అయి ఈ వ్యవహారాన్ని నడిపిస్తారు. ఈ ఆన్‌లైన్ టెక్నాలజీ మరియు కస్టమర్లను డీల్ చేసే బాధ్యతను ఆ కుటుంబంలోని కుమారుడు చూసుకుంటాడు. ఎవరైనా కస్టమర్ సదరు పోర్టల్ ద్వారా వీరిని సంప్రదించినప్పుడు, తొలుత మహిళలు ముఖానికి మాస్క్ ధరించి కనిపిస్తారు. కస్టమర్ అడిగినంత నగదు ముందే ఆన్‌లైన్ ఖాతాలో జమ అయిన తర్వాత, వారు నగ్నంగా మారి వీడియో చాటింగ్ చేస్తారు. కేవలం ఇంట్లోని వారే కాకుండా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఇతర మహిళలను, నగదు ఆశ చూపించి ఈ రొంపిలోకి కుమారుడు తీసుకువస్తున్నట్లు సమాచారం.

**బయటపడింది ఇలా..**

వీరు నివాసం ఉంటున్న ఇంటికి తరచుగా కొత్త కొత్త




మహిళలు వస్తూ పోతుండటంతో స్థానికులకు అనుమానం వచ్చింది. పద్ధతిగా ఉండే కుటుంబం అని భావించినప్పటికీ, అనుమానాస్పద రాకపోకలతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆ ఇంటిపై నిఘా ఉంచి తనిఖీలు చేపట్టారు. అయితే, పోలీసులు వెళ్లే సమయానికి అక్కడ కేవలం 55 ఏళ్లు దాటిన ఇద్దరు మహిళలు మాత్రమే కనిపించారు.

కుటుంబంలో వచ్చిన మనస్పర్థల కారణంగా కోడలు ప్రస్తుతం వీరితో కలిసి ఉండటం లేదని తెలిసింది. ఈ లోతైన విచారణలో కుటుంబ సభ్యుల మధ్య వచ్చిన గొడవలే ఈ రహస్య దందా బయటకు రావడానికి ప్రధాన కారణమని తెలుస్తుంది.

# బీఫ్ తినిపించాడు.. నమాజ్ చేయించాడు

- లవ్ జిహాద్ ఇన్ కూకట్పల్లి.. సరికొత్త తాజా సమాచారం
- సంచలన విషయాలు బయటపెట్టిన బాధితురాలు



హైదరాబాద్, నవతరం: లవ్ జిహాద్ పేరుతో నవాజ్ తనను ఎలా మోసం చేశాడో కూకట్‌పల్లి బాధితురాలు తెలిపింది. 'ప్రేమ పేరుతో వెంటపడ్డాడు. నా మతం మార్చాడు. గుల్బర్గాలోని ఒక దర్గాకు తీసుకెళ్లి పెళ్లి చేసుకున్నాడు. నమాజ్ చేయించారు. బీఫ్ తినిపించారు' అని బాధితురాలు చెప్పింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్తే.. మొదటి రాత్రి అతడి తమ్ముళ్లు, స్నేహితులతో కలిసి భార్యపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు చేసిన ఆరోపణలు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే.



ఒక గ్రామంలో ఒక పెద్ద చెట్టు ఉండేది. ఆ చెట్టు నీడలోనే చిన్న మొక్కలు పెరిగేవి... వాటిని కాపాడటం తన బాధ్యతగా భావించేది. కాలం గడిచింది... చెట్టు పెద్దదైంది. కానీ ఒకరోజు అది మారింది. తన నీడలో పెరిగిన మొక్కలనే అడ్డంగా భావించడం మొదలుపెట్టింది. "ఇవే నా వెలుతురు తగ్గిస్తున్నాయి" అని అనుకుని, తన కొమ్మలతోనే వాటిని నొక్కేసింది. ఇంకా ఎక్కువ పెరగాలని ఆశపడి, పక్కనున్న అడవితో చేతులు కలిపింది. కొత్త గాలులు, కొత్త మద్దతు తీసుకొచ్చింది. కొంతకాలం అది ఇంకా ఎత్తుగా కనిపించింది. కానీ క్రింద నేల ఖాళీ అయింది. మొక్కలు లేవు, బలం లేదు, ఆదారం లేదు. ఒక తుఫాను వచ్చింది. అప్పుడు ఆ చెట్టు ఒంటరిగా నిలబడలేక కూలిపోయింది.


చివరికి తెలిసింది.

సారాంశం / నీతి: సొంతవాళ్లను అణగదొక్కి, బయట వాళ్లపై ఆధారపడే వాడికి.. బలం కాదు, భ్రమ మాత్రమే ఉంటుంది.

డా. నర్సింలు ఎల్లంపల్లి
సీనియర్ జర్నలిస్ట్

# రొటేషన్‌లో మహిళలకు ప్రధాని పదవి

**కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ సూచన**



న్యూఢిల్లీ,ఏప్రిల్17:మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్‌పై తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ లోక్‌సభలో మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 2002లో డీలిమిటేషన్ చేశారు. ప్రస్తుతం మనం 2026లో ఉన్నాం. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేస్తామంటున్నారు. 15 ఏళ్లు గడిచిపోయింది. దీనిపై ప్రజలకు ఎలా న్యాయం చేస్తారు. మహిళా రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం కాదు. కానీ, ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో లింక్ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ప్రభుత్వానికి నేను కొన్ని సూచనలు చేస్తున్నా. మంత్రిత్వ శాఖలో మహిళలకు 50 శాతం రిజర్వ్ చేయాలి. ప్రధాని పదవిని కూడా రొటేషన్ పద్ధతిలో మహిళలకు రిజర్వ్ చేయాలి. ఎందుకంటే 2029 ఎన్నికల్లో భాజపా అధికారంలోకి రాదని కల్యాణ్ బెనర్జీ అన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్దరణ

**బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు**



హైదరాబాద్,ఏప్రిల్17 కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అనీ. పరిచిత్ మెహ్రా ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఇంజినీర్లు, నిపుణులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. మూడు బ్యారేజీల మరమ్మతులకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రుతుపవనాలకు ముందే జియో టెక్నికల్ పరిశీలనలు పూర్తి చేయాలని తెలంగాణ సర్కార్ సూచించింది. మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తిచేయాలని డెడ్‌లైన్ విధించింది. రోజువారీ పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. సీడబ్ల్యూసీ ఎన్డీఎస్ఏ అనుమతులతో పనులు, డిజైనింగ్ పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. రోజువారీ యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది.

# తేజస్వీ సూర్య మాటల్లో తప్పేముంది

***మంత్రి పొన్నం వ్యాఖ్యలపై బండి మండిపాటు***

న్యూఢిల్లీ,ఏప్రిల్17 తెలంగాణ విభజనపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య మాటలను కాంగ్రెస్ నేతలు ఎందుకు తప్పుబడుతున్నారంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రాష్ట విభజన సమయంలో కాంగ్రెస్ తప్పిదాలతో పలువురు యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నారని ఎంపీ తేజస్వి సూర్య చెప్పారని తెలిపారు. 2009లో కాంగ్రెస్ తెలంగాణ ఏర్పాటుకు సహకరించి మళ్లీ వెన్నక్కి తగ్గారని.. దీని గురించే తేజస్వి సూర్య మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి గతంలో సోనియాగాంధీని బలిదేవత అన్నారన్న విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అంటూ విమర్శించారు. అలాంటి రేవంత్ కుఏబినేట్‌లో ఉన్న పొన్నం తదితరులు గతాన్ని మరిచి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో రణభేరి కార్యక్రమానికి రేవంత్ రెడ్డి తుపాకీ పట్టుకొని వెళ్లారని కేంద్ర మంత్రి తెలిపారు. 1400 మంది బలిదానాలకు హత్యలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. ఒక్క ఓటు, రెండు రాష్ట్రాలు అనే నినాదానికి కట్టుబడి, రాష్ట్ర విభజనకు మద్దతు ఇచ్చింది బీజేపీ అని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ కావాలని అడ్డుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అవినీతి గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.

# వైసిపి రాజకీయ దురుద్దేశ విమర్శలు

**వాటిని పట్టించుకోమన్న అయ్యన్న పాత్రుడు**

అరకులోయ,ఏప్రిల్17: అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో వెలసిన శ్రీ శాంతామణి దేవి పండుగ వేడుకల్లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. సకుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై అయ్యన్నపాత్రుడు తనదైన శైలిలో స్పందించారు. రాష్ట్ర ఖజానా మొత్తాన్ని కేవలం అమరావతిపైనే ఖర్చు చేస్తున్నారని వైసీపీ చేస్తున్న విమర్శలను స్పీకర్ తోసిపుచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందరి సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యం. ఇలాంటి పవిత్రమైన పుణ్యక్షేత్రంలో వైసీపీ నేతల గురించి మాట్లాడటం ఇష్టం లేదు. వారి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. రాజకీయ దురుద్దేశంతో చేస్తున్న విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు' అని అన్నారు.

# పోలవరం పరిసరాల్లో పెద్దపులి సంచారం

**భయాందోళనలో ప్రాజెక్ట్ కార్మికులు**

పోలవరం,ఏప్రిల్17 పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రతిష్టాత్మక పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రాజెక్ట్ పనుల్లో నిమగ్నమైన కార్మికుల కంట ఈ పులి పడటంతో భయాందోళన నెలకొంది. పెద్ద పులిని నేరుగా చూసిన కార్మికులు ప్రాణభయంతో పరుగులు తీశారు. జనసంచారం ఉన్న ప్రాంతంలోకి పులి రావడంతో ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందన్న భయంతో కార్మికులు పనులకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఈ సమాచారం అందగానే ప్రాజెక్ట్ అధికారులు, అటవీ శాఖ అప్రమత్తమయ్యారు. రంగంలోకి దిగిన అటవీ శాఖ అధికారులు పులి మెడలో 'రేడియో కాలర్' ఉండటాన్ని గుర్తించారు. దీని సహాయంతో పులి ప్రస్తుతం ఎక్కడ ఉంది? ఏ దిశగా వెళ్తోంది? అనే అంశాలను శాటిలైట్ సిగ్నల్స్ ద్వారా ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తున్నారు. పెద్దపులికి మత్తుమందు ఇచ్చి బంధించేందుకు రాజమండ్రి నుంచి ప్రత్యేక అనస్థీషియా నిపుణుల బృందం పోలవరానికి చేరుకుంది. పులి సంచరించే అవకాశం ఉన్న మార్గాల్లో బోన్లను ఏర్పాటు చేయడంతో పాటు, అటవీ సిబ్బంది గస్తీని ముమ్మరం చేశారు. పులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల ప్రజలు, కార్మికులు ఒంటరిగా తిరగవద్దని, అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.


# అనిషా వలలో ఎక్సైజ్ తిమింగళం

**రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ కామారెడ్డి ఎక్సైజ్ సీఐ**



కామారెడ్డి, నవతరం: కామారెడ్డి జిల్లాలో అవినీతి అధికారి ఏసీబీ అధికా రులకు అడ్డంగా దొరికిపోయారు. కామారెడ్డి జిల్లా బిచ్కుంద ఎక్సైజ్ కార్యాలయంలో సీఐగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ, బాధితు డి నుంచి రూ. 2 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఒక గ్రామంలో ఉన్న కల్లు దుకాణం మరో గ్రామానికి తరలించేందుకు గాను ప్రతిఫలంగా ఎక్సైజ్ సీఐ లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో సీఐ ఇంటిపై దాడి చేసి పట్టుకున్నారు. అదేవిధంగా అతని వద్ద అదనంగా లభించిన రూ. 45, 670 లను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ అధికారులు వివరించారు. సీఐపై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు.

# దొంగతనం చేస్తూ పట్టుబడ్డ ప్రేయసి




హైదరాబాద్, నవతరం: హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో తన ప్రియుడికి పుట్టినరోజు కానుకగా ఇచ్చేందుకు ఒక యువతి ఖరీదైన వాచీలను దొంగిలించిన ఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది. ఖమ్మం జిల్లా చెందిన 26 ఏళ్ల యువతి తన ప్రియుడితో కలిసి కారులో జూబ్లీహిల్స్‌లోని ఒక ప్రముఖ వాచ్ షోరూమ్‌కి (రమేష్ వాచ్ కో) వెళ్లింది. ప్రియుడిని కారులోనే కూర్చోబెట్టి, ఆమె కస్టమర్‌లా లోపలికి వెళ్లింది. అక్కడ సేల్స్‌మెన్‌ను మాటల్లో పెట్టి, సుమారు రూ. 2 లక్షల విలువైన రెండు టీ-సాట్ వాచీలను తన హ్యాండ్‌బ్యాగ్‌లో వేసుకుని అక్కడి నుండి పరారైంది. వాచీలు కనిపించకపోవడంతో షోరూమ్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులు, యువతి వచ్చిన కారు నంబర్ ఆధారంగా ఆమెను ఖమ్మంలో గుర్తించి అరెస్ట్ చేశారు.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com